10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం 21 జనవరి 2025 పేజీలు 8



గాజులరామారం చిత్తారమ్మదేవి అమ్మవారి రూపం..

- గాజులరామారం చిత్తారమ్మ దేవి ఆలయానికి అంగరంగవైభవంగా అర్ధశతాబ్ది వేడులు..
- ఆలయ కమిటీ నిర్వాకం.. మీటర్లతో కొలతలు.. రోడ్లపైనే జాతర దుకాణాల ఏర్పాటు..
- సుమారు వారం రోజుల పాటు నిర్వహించే జాతరలో దుకాణాలపై భారీగా దండుకుంటున్న కమిటీ..
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎండోమెంట్‌కి అప్పగించాలని ఫిర్యాదులు చేసినా నిర్లక్ష్యం..
- కోట్ల రూపాయల ఆదాయం ఆలయ కమిటి గుటకాయ స్వాహా..!
- ఇదే అదనుగా దండుకుంటున్న విద్యుత్ అధికారులు..? లెక్క పత్రం లేని విద్యుత్ వాడకం..!
- కొంతం మది దుకాణ దారులకి నామమాత్రపు రసీదులతో మమాః అంటూ ఆరోపణలు..

# యాభై ఏళ్ళుగా చిత్తారమ్మ జాతర...

# ఎండోమెంట్ దృష్టిఏది..?

- ప్రతియేటా జాతరకు అమ్మవారి హుండీ ధనం కోటికి పైమాటే..?
- రోడ్లపైన స్టాల్స్ ఏర్పాట్లు.. జాతరలో రంగుల రాట్నాలు, ఎగ్జిబిషన్‌లి లక్షల్లో వసూళ్ళు..?
- ఆలయ కమిటి అక్రమంగా దుకాణాలకు అనుమతి ఇస్తూ.. స్థానిక వ్యాపారస్తుల ఆదాయానిక దెబ్బ..
- వారం రోజుల పాటు శాశ్వత దుకాణాలు మూసేసి స్టాల్స్ ఏర్పాటుకై జాతర నిర్వాహకులు హుకుం..

-2లో

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 20:** అర్ధశతాబ్ది బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్న కుత్బుల్లాపూర్ గాజులరామారం చిత్తారమ్మ దేవి జాతరచూసి ఆనందించాలో.. ప్రభుత్వానికి రావల్సిన ఆలయ ఆదాయం ఇతరులు స్వాహా చేస్తున్నారని బాధపడాలో అర్ధకాని పరిస్థితి.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గాజులరామారం చిత్తారమ్మదేవి జాతర నిర్వహణ, ప్రైవేటు వ్యక్తుల చేతిలో యాభై ఏళ్ళు గడిచినా..! ఎండోమెంట్ స్వాధీన పరుచు కోకుండా..! ఆలయ కమిటికి సహకరిస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. ఆలయానికి ప్రతియేటా కోట్లలో ఆదాయం వస్తున్నప్పటికీ..! ఎండోమెంట్ ఆధీనంలో ఉండాల్సిన ఆలయ నిర్వాహణ..! యాభై ఏళ్ళుగా ఒకే సామాజిక వర్గానికి చెందిన,స్థానిక వ్యక్తుల ఆధీనంలో లావాదేవీలు కొనసాగటంపై సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..! ముఖ్యంగా గత ఐదేళ్ళుగా చిత్తారమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో వ్యాపార సముదాయాలు, పెద్దపెద్ద షాపింగ్ సెంటర్‌లు ఏర్పడి, నిత్యం వాహనాలు రద్దీగా ఉండే ప్రాంతంలో.. జాతర ఏర్పాట్ల పేరుతో, ఆలయ కమిటి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు, కుడి ఎడమలకు ఉన్న షాపులను సైతం మూసేసి సహకరించాలని, కట్టడి చేయడంపై స్థానికులు వ్యతిరేకిస్తున్నారు..













# గాగిల్లాపూర్ సర్వే నెం.204, 213..

# ప్రభుత్వ స్థలం కబ్జాపై ఫిర్యాదు..

- పది ఎకరాలు కబ్జాచేసినా తహశీల్దార్ నిర్లక్ష్యంపై కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తు..
- ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్ నిర్వాహకులు 10 ఎకరాలు ప్రభుత్వ స్థలం కబ్జా..?
- విల్లాలు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర గిరిజన శక్తి కమిటీ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు..

-3 లో





# గణతంత్ర దినోత్సవం..

# ఘనంగా నిర్వహించాలి..

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సమీక్షా సమావేశం..

- ఈనెల 26న కలెక్టరేట్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవం వేడుకలపై అధికారులతో చర్చించారు..
- పోలీస్ గౌరవ వందన స్వీకారం, బందోబస్తు ఏర్పాట్లు స్టేజ్, సీటింగ్, త్రాగునీరు,పారిశుద్ధ్య చర్యలు..
- సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు, మెడికల్ ఎమర్జెన్సీ సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా..
- ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి సేవా ప్రశంసా పత్రాలకై ప్రతిపాదనలు పంపాలి..

-3 లో





సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి.. డిఆర్వో హరిప్రియ..

పెన్ పవర్

21 మంగళవారం, జనవరి 2025

# యాభై ఏళ్ళగా చిత్తారమ్మ జాతర.. ఎండోమెంట్ దృష్టిఏది..?





## ఎండోమెంట్‌కి ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదు..

చిత్తారమ్మదేవి ఆలయాన్ని ఎండోమెంట్ అధికారులు స్వాధీనపరచుకుని ఆలయ అభివృద్ధి చేయాలని, ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికిలు ఆరోపిస్తున్నారు..రెండేళ్ళ క్రితం ఓసారి చిత్తారమ్మ ఆలయాన్ని జాతర సమయంలో ఆకస్మికంగా జాతరను పరిశీలించడానికి, ఎండోమెంట్ అధికారులు బృందం వచ్చిందని..! అప్పటికే ఎండోమెంట్ అధికారుల రాకను పసిగట్టిన చిత్తారమ్మదేవి ఆలయ కమిటి అప్రమత్తంగా వ్యవహరించి అధికారులను మేనేజ్ చేసినట్లు సమాచారం.. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు చిత్తారమ్మదేవి ఆలయాన్ని స్వాధీనపరచుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.. మరోవైపు అక్రమంగా వెలిసిన జాతార దుకాణాలతో విద్యుత్ అధికారులు భారీగా దండుకుంటున్నారని, ఆలయ కమిటి ఆధ్వర్యంలోనే ఇదంతా ఒప్పందం కుదుర్చుకోవడం మామూలే అంటూ ఆరోపణలు లేకపోలేదు.. జాతర దుకాణ దారులు ఆలయ కమిటికి డబ్బులు చెల్లిస్తున్నందున ఒక బల్బుకు చెప్పి, విచ్చలవిడిగా కరెంటు వాడకం ఉంటుందని స్థానికులు ఆరోపించారు..

- మొదటి పేజి తరువాయి

తమ శాశ్వత వ్యాపార సముదాయాల ముందరే.. స్టాల్స్ (దుకాణాలు) ఏర్పాటుకు జాతర నిర్వాహకులు బలవంతంగా దుకాణాలు ఏర్పాటు చేయడం పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఆలయ కమిటి స్థానికుల మనే అహంకార పూరిత హెచ్చరికలతో బలవంతగా తమ షాపింగ్‌ల ముందే దుకాణాలకి అద్దెకు ఇస్తున్నారని వ్యాపారస్తులు వాపోతున్నారు.. జాతర ముగిసేవరకు వ్యాపార సముదాయాలు తెరవకపోవడంతో నష్టపోతున్నామని కొందరు, చెప్పడానికి కూడా భయపడుతున్నారు..

## బయటకు చెప్పక పోయినా..! ఇబ్బందుల్లో ప్రజలు, వాహనదారులు..



గాజులరామారం చిత్తారమ్మదేవి జాతరను ఎండోమెంట్ అధికారులు స్వాధీన పరచుకోవాలని పలువురు కోరుతున్నారు.. అమ్మవారి జాతరపై ఎలాంటి ఇబ్బంది లేదని, ఆలయ కమిటి ఆదాయం కోసం.. రోడ్లపైనే దుకాణాలకు అనుమతులు ఇస్తూ.. స్థానిక వ్యాపార సముదాయాలనజ తెరవకుండా వ్యాపారస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. జాతర సమయంలో, ఆలయ కమిటి నిర్ణయాలు ప్రజలకి, వాహనదారులకు ఇబ్బందికరంగా తయారైందని వాపోతున్నారు.. జాతరకు జాగ్రత్తలు వహించాలి కానీ.. భద్రతా ఏర్పాట్లు చూడాలి, భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.. అంతేకానీ లక్షల్లో ఆదాయం పొందడానికి, రోడ్లను ఆక్రమించి, అక్రమంగా దుకాణాలు తెరిపించడం ఎంతవరకు సమంజసం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..





# గాగిల్లాపూర్ సర్వే నెం.204, 213..
# ప్రభుత్వ స్థలం కబ్జాపై ఫిర్యాదు..

- పది ఎకరాలు కబ్జాచేసినా తహశీల్దార్ నిర్లక్ష్యంపై కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తు..
- ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్ నిర్వాహకులు 10 ఎకరాలు ప్రభుత్వ స్థలం కబ్జా..?
- విల్లాలు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర గిరిజన శక్తి కమిటీ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు..






**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 20:** మేడ్చల్ జిల్లా దుండిగల్ మండల పరిధి గాగిల్లాపూర్ సర్వేనెంబర్ 204, 213 లో ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్ నిర్వాహకులు..! 10 ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జాచేసి విల్లాలు నిర్మించారని..! తెలంగాణ రాష్ట్ర గిరిజన శక్తి కమిటీ సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.. ర్యాలీగా నిరసన ధర్నా చేస్తూ కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి ఫిర్యాదు చేశారు.. సంవత్సరం క్రితం దుండిగల్ ఎమ్మార్వోకి పది ఎకరాల కబ్జాకు సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ.. ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆ 10 ఎకరాలలో ఎలాంటి కట్టడాలు లేవని తప్పుడు నివేదిక ఇచ్చారని వారు ఆరోపించారు..10 ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జాకి సహకరించిన దుండిగల్ ఎమ్మార్వోపై విచారణ జరిపించి సస్పెండ్ చేయవలసిందిగా ఫిర్యాదు దారులు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు కుర్ర శరత్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుభేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

---

# గణతంత్ర దినోత్సవం.. ఘనంగా నిర్వహించాలి..

## మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సమీక్షా సమావేశం..






సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి.. డిఆర్వో హరిప్రియ..

- ఈనెల 26న కలెక్టరేట్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవం వేడుకలపై అధికారులతో చర్చించారు..
- పోలీస్ గౌరవ వందన స్వీకారం, బందోబస్తు ఏర్పాట్లు స్టేజ్, సీటింగ్, త్రాగునీరు,పారిశుద్ధ్య చర్యలు..
- సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు, మెడికల్ ఎమర్జెన్సీ సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా..
- ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి సేవా ప్రశంసా పత్రాలకై ప్రతిపాదనలు పంపాలి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 20**

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ వియయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ నెల 26న కలెక్టరేట్ఆవరణలో నిర్వహించబోయేగణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియతో కలిసి జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, పి.ఎ.సిస్టమ్, త్రాగునీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలుపై సందేశ పుస్తకమును నిర్ధేశించిన సమయంలోపు రూపొందించాలని, పాఠశాలల విద్యార్ధినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.. మెడికల్ టీమ్‌తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలకై ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా అత్యంత ప్రతిష్టాత్మకమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే స్టాల్స్ ఏర్పాట్లుకు సిద్దంగా ఉండాలని, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుక లను విజయంతం చేయాలని అధికారులను ఆదేశించారు.. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

కార్యక్రమంలో సంబందిత ఎసిపి రాములు,ఎ.వో రామోహన్, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# డిపిఎస్ నాచారంలో పైలట్ ప్రాజెక్ట్..! ట్రాఫిక్ పార్క్ కార్యక్రమం..

## గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ.. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు..







- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డిపిఎస్ సంస్థ చైర్మన్ మల్కా కొమరయ్య హాజరు..
- డిపిఎస్ విద్యార్థులు ట్రాఫిక్ పార్క్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు..
- సందర్భంగా ఎన్‌సిసి టీమ్, నేషనల్ అచీవర్స్ నేతృత్వంలో గార్డ్ ఆఫ్ ఆనర్ ప్రారంభమైంది..
- జై జవాన్, జై కిసాన్ నినాదాలతో పాటుగా జైవిజ్ఞాన్, జై అనుసంధాన్‌లను గవర్నర్ ఆకాంక్షించారు..
- ప్రతియేటా డిపిఎస్ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు..
- "జాయ్ ఆఫ్ గివింగ్' అనే డిపిఎస్ వార్షిక సంప్రదాయంలో భాగంగా ఫస్ట్ ఎయిడ్ కిట్స్..
- యూజబుల్ వాటర్ బాటిల్స్, టవల్స్, నాప్‌కీన్స్, శీతాకాల దుస్తులు శానిటర్ ఉత్పత్తులను విరాళం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 20:** ఇది కేవలం భద్రత మాత్రమే కాదని, 'రోడ్ బాధ్యత" అంటూ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చెప్పారు.. ప్రతి ఒక్కరూ రోడ్డు మీద బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు స్కూళ్లలో చేపట్టడం చాలా ముఖ్యమని ఆయన ప్రశంసించారు.. కనీసం ఒక జీవితాన్ని అయినా రక్షించగలిగితే అది స్ఫూర్తిదాయకమని చెప్పారు..

డిపిఎస్ నాచారం బ్రాంచి, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి విశేషమైన ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.. దీంతో విద్యార్థుల్లో ట్రాఫిక్ భద్రత, బాధ్యతాయుత రోడ్డు ప్రవర్తన గురించి అవగాహన కల్పించడమే లక్ష్యంగా రూపొందించి డిపిఎస్ నాచారం వద్ద నగరంలోనే మొట్టమొదటి సారిగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్ట్..! ట్రాఫిక్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి

### డిపిఎస్ నాచారం.. 20 ఏళ్ళ ప్రయాణం..

సీనియర్ ప్రిన్సిపల్ డైరెక్టర్ శ్రీమతి సునితా రావు ఈ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ, పాఠశాల గత 20 సంవత్సరాలలో చేసిన ప్రగతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మల్కా కొమరయ్య పల్లవి, డిపిఎస్ స్కూల్స్ యొక్క విద్యా ప్రయాణం గురించి, అదేవిధంగా విద్యార్థులు, పర్యావరణం, సమాజం కోసం భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను పంచుకున్నారు.. ప్రతి సంవత్సరం డిపిఎస్ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటు కుంటున్నారు.. "జాయ్ ఆఫ్ గివింగ్' అనే వార్షిక డిపిఎస్ సంప్రదాయంలో భాగంగా ఫస్ట్ ఎయిడ్ కిట్స్, రీయూజబుల్ వాటర్ బాటిల్స్, టవల్స్, నాప్కిన్స్, స్టేషనరీ సరఫరాలు, ఆహార ముడి పదార్థాలు, స్టీల్ పాత్రలు, శీతాకాల దుస్తులు, శానిటర్ ఉత్పత్తులను 15 మందికి పైగా ఎన్జోలకు విరాళంగా అందజేశారు..

గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డిపిఎస్ సంస్థ నిర్వహకులు చైర్మన్ మల్కా కొమరయ్య, డైరెక్టర్ శ్రీమతి పల్లవి,సిఈవో అండ్ డైరెక్టర్ యశస్వి మల్కా, డైరెక్టర్ శ్రీమతి త్రిభువన, సీనియర్ ప్రిన్సిపల్, డైరెక్టర్ శ్రీమతి సునీతా రావు సమక్షంలో కార్యక్రమం ప్రారంభమైంది.. ఈ కార్యక్రమంలో డిపిఎస్ విద్యార్థులు ట్రాఫిక్ పార్క్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.. ఈ సందర్భంగా ఎన్‌సిసి టీమ్, నేషనల్ అచీవర్స్ నేతృత్వంలో గార్డ్ ఆఫ్ ఆనర్ ప్రారంభమైంది... ముఖ్య అతిథులు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన గావించారు..






### డిపిఎస్ విద్యార్థులను ప్రశంసించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ..

కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విద్యార్థుల ఆలోచనలు గొప్పగా ఉన్నాయని అన్నారు.. ఇది కేవలం భద్రత కాదు, 'రోడ్ బాధ్యత" అని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోడ్డు మీద బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు స్కూళ్లలో చేపట్టడం చాలా ముఖ్యమని, ఒక జీవితాన్ని అయినా రక్షించగలిగితే అది స్ఫూర్తిదాయకమని చెప్పారు. డిపిఎస్ నాచారం పాఠశాల ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంచి పని చేస్తున్నదని ఆయన ప్రశంసించారు.

జై జవాన్, జై కిసాన్ నినాదాలతో పాటుగా జై విజ్ఞాన్, జై అనుసంధాన్ లను కూడా కలుపుకోవాలని గవర్నర్ ఆకాంక్షించారు.. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ట్రాఫిక్ పార్క్‌కి అవసరమైన ప్రాధాన్యతను కల్పించి, విద్యార్థులు తమ కుటుంబాల్లోనూ ట్రాఫిక్ పార్క్‌పై అవగాహనను విస్తరించడానికి ప్రయత్నించాలని మంత్రి కోరారు..







# జీవిత ఖైదు కాదు.. సంజయ్‌కు ఉరి శిక్ష విధించండి.. సీల్దా కోర్టు ముందు డాక్టర్ల ఆందోళన




**హైదరాబాద్ పెన్ పవర్:**కోల్ కతా ఆర్జీకర్ హాస్పిటల్ అండ్ మెడికల్ కాలేజీ జూనియర్ వైద్యురాలి హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్ కు సీల్దా జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించడాన్ని నిరసిస్తూ వైద్యులు ఆందోళనకు దిగారు. దోషి సంజయ్ రాయ్ కు జీవిత ఖైదు సరికాదని.. ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ సీల్దా కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని.. కోర్టు తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా నిరసన చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హాస్పిటల్ జూనియర్ వైద్యురాలి హత్యాచార కేసులో సీల్దా జిల్లా కోర్టు సోమవారం (జనవరి 20) శిక్ష ఖరారు చేసింది. దోషి సంజయ్ రాయ్ కు జీవిత ఖైదు విధించింది. ఇది అత్యంత అరుదైన కేసు అని.. దోషి సంజయ్ రాయ్ కు మరణ శిక్ష విధించాలన్న సీబీఐ వాదనలతో సీల్దా జిల్లా కోర్టు న్యాయమూర్తి అనిర్బన్ దాస్ ఏకీభవించలేదు. "ఇది చాలా అరుదైన కేసు కాదని నేను భావిస్తున్నాను. అందుకే దోషి మరణించే వరకు జైలు శిక్ష విధిస్తున్నాను" అని జస్టిస్ అనిర్బన్ దాస్ తీర్పు వెల్లడించారు. దోషి సంజయ్ రాయ్ కు జీవిత ఖైదుతో పాటు రూ.50 వేల జరిమానా విధించింది న్యాయస్థానం. అలాగే.. బాధిత ఫ్యామిలీకి రూ.17 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ అనిర్బన్ దాస్ ఆదేశించారు. ఈ క్రమంలోనే సీల్దా కోర్టు తీర్పుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డ్యూటీలో ఉన్న వైద్యురాలిపై అత్యంత పాశవికంగా హత్యాచారం చేసిన దోషికి ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసులో సీల్దా కోర్టు ఇచ్చిన తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# గుంటూరు మిర్చి యార్డులో మిర్చి ధర పతనం.. బెంబేలెత్తుతున్న రైతులు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆసియాలోనే అతిపెద్ద మిర్చి మార్కెట్ యార్డుగా ప్రసిద్ధి గాంచిన గుంటూరు మిర్చి యార్డులో మిర్చి ధర పతనమైంది.. మిర్చి ధరలు భారీగా తగ్గటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి సహకరించినా పండించిన పంటకు ధర లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతులు. గత ఏడాది కన్నా పంటదిగుబడి ఎక్కువగా ఉన్నప్పటికీ ఎగుమతులు ఆశించిన స్థాయిలో లేకపోవడం రైతన్నల పాలిట శాపంగా మారింది.

మరీ ముఖ్యంగా గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో గుంటూరు , కృష్ణా, ప్రకాశంజిల్లాలలో మిర్చి పంట సాగు ఎక్కువగా ఉండేది...కానీ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో మార్కెట్ యార్డ్ స్థాపించి ముఖ్యమైన పంటగా మిర్చికి ప్రాధాన్యతనివ్వడం కూడా ధరల పతనానికి మరో కారణమని చెప్పచ్చు.

మరో పక్క కూలీల రేట్లు విపరీతంగా పెరగడం, ఎరువులు రేట్లు ఆకాశంలో ఉండటంతో రైతుకు పెట్టుబడి ఖర్చు తడిసి మోపెడవుతోంది. మిర్చిని వాహనాలలో మార్కెట్ యార్డుకు తీసుకురావడానికి వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తుండ టంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇది చాలదన్నట్లు తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్,ఉత్తర ప్రదేశ్ సైతం మిర్చి పంటను పండించడానికి తహతహలాడుతున్న క్రమంలో గుంటూరు మిర్చి ధర పతనానికి మరో కారణం.

## తిరుమల అన్నప్రసాదంలో మార్పులు.. టీటీడీ కీలక నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:**కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి అన్నప్రసాదం విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది టీటీడీ.. శ్రీవారి భక్తులకు రుచికరమైన ఆహారాన్ని అందించేలా అన్నప్రసాదం మెనూలో మార్పులు చేయాలని నిర్ణయించింది టీటీడీ. అన్నప్రసాదంలో ప్రస్తుతం అందిస్తున్న భోజనంతో పాటు మసాలా వడ అందించనుంది. ఉల్లిపాయలు, వెల్లుల్లి లేకుండా మసాలా వడలు తయారు చేయాలని టీటీడీ నిర్ణయించింది.. ఈ మేరకు సోమవారం ( జనవరి 20, 2025 ) అన్నప్రసాద కేంద్రంలో ట్రయిల్ రన్ నిర్వహించారు టీటీడీ అధికారులు. ట్రయల్ రన్ లో భాగంగా దాదాపు 5వేల మంది భక్తులకు మసాలా వడలు వడ్డించినట్లు తెలిపారు టీటీడీ అధికారులు. మసాలా వడలు రుచికరంగా వున్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు అధికారులు. ఫిబ్రవరి 04వ తేదీ రథసప్తమి సందర్భంగా పూర్తిస్థాయిలో భక్తులందరికీ మసాలా వడలు వడ్డించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు టీటీడీ అధికారులు.

## నో డౌట్.. అర్హులందరికీ రేషన్ కార్డులు.. ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొన్నం



**హైదరాబాద్ పెన్ పవర్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని.. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల సర్వేపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం (జనవరి 20) అధికారులతో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల ముసాయిదా లిస్ట్ లో పేర్లు లేని వారు అధైర్య పడాల్సిన అవసరం లేదని.. రేషన్ కార్డులకు సంబంధించిన సర్వే, కొత్త కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని క్లారిటీ ఇచ్చారు. అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా అందుతాయని.. ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కేవలం స్థలం ఉన్న వారికే అనే అపోహలు నమ్మొద్దని.. స్థలాలు లేని వారికి కూడా ఎలా ఇవ్వాలనే ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడానికి కూడా అవకాశం కల్పిస్తామని.. పాత కార్డులు తీసేయడం ఉండదని చెప్పారు.

## కవిత ఫొటోలు మార్ఫింగ్ చేశారు... చర్యలు తీసుకోండి: తెలంగాణ జాగృతి ఫిర్యాదు



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫొటోలను మార్ఫింగ్ చేశారని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి మహిళా విభాగం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కవిత ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన 'అర్వింద్ అన్న ఆర్మీ' అనే ట్విట్టర్ హ్యాండిల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెనుక ఉన్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈరోజు మేడ్చల్ జిల్లా తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. ఫొటోలు మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన కీలక నాయకుడి ఆర్మీ అంటూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేఎఫ్ బీర్లు మళ్ళీ వచ్చేస్తున్నాయి.. మద్యం ప్రియులకు పండగే




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణాలో కేఎఫ్ బీర్లు ఉండబోవన్న వార్తలతో మద్యం ప్రియులు ఎంత ఆందోళన చెందారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వానికి, బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ కి మధ్య ధరల విషయంలో అవగాహన కుదరకపోవడంతో ఇకపై తెలంగాణాలో కేఎఫ్ బీర్ల సప్లై నిలిచిపోనుందని వార్తలొచ్చాయి. అయితే.. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం తెలంగాణాలో కేఎఫ్ బీర్ల సరఫరా నిలిచిపోలేదని తెలుస్తోంది.. తెలంగాణలో కేఎఫ్ బీర్ల సరఫరా తిరిగి ప్రారంభించాలని నిర్ణయించినట్లు యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ తెలిపింది. ఈ మేరకు సోమవారం ( జనవరి 20, 2025 ) యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

తెలంగాణ ప్రభుత్వంతో కీలక చర్చల తర్వాత కేఎఫ్ బీర్ల సరఫరాను మళ్ళీ ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపింది యునైటెడ్ బ్రూవరీస్. అయితే.. ప్రస్తుతం ఉన్న ధరలకే సప్లై చేస్తారా లేక ధరలు పెంచుతారా అన్నది ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. ధరల విషయంపై త్వరలోనే సమాచారం ఇస్తామని తెలిపింది సంస్థ.

%కేఎఫ్ బీర్లు మళ్ళీ వస్తున్నాయన్న వార్తతో తెలంగాణాలో మద్యం ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై తమ ఫేవరెట్ బీర్ కనిపించదన్న ఆందోళనలో కేఎఫ్ బ్రాండ్ ఫ్యాన్స్ కి ఇది పండగ లాంటి వార్త అని చెప్పాలి.

## మీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాసేవింగ్ అకౌంట్ నుంచి రూ.236 కట్ అవుతున్నాయా..? కారణం ఇదే..!

**హైదరాబాద్ పెన్ పవర్:**మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ) సేవింగ్ అకౌంట్ ఉందా..? అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ఎస్ బీఐ సేవింగ్ అకౌంట్ల నుండి ఉన్నట్టుండి డబ్బులు కట్ అవుతున్నాయి. దీంతో అకౌంట్ నుంచి డబ్బులు ఎందుకు డిడెక్ట్ అవుతున్నాయో తెలియక ఖాతాదారులు తలలు పట్టుకుంటున్నారు. అయితే.. సేవింగ్ ఖాతాల నుండి డబ్బు కట్ అవ్వడానికి గల కారణాన్ని బ్యాంక్ అధికారులు వెల్లడించారు. అదేంటో చూద్దాం.. 50 కోట్ల మంది కస్టమర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన ఎస్ బీఐ తమ వినియోదారులకు అనేక రకాల డెబిట్ కార్డ్ (ఏటీఎం)లను అందిస్తోంది. క్లాసిక్, సిల్వర్, గ్లోబల్ లేదా కాంటాక్ట్‌లెస్ కార్డ్‌లు అని ఇలా రకరకాలు కార్డులు జారీ చేస్తోంది ఎస్ బీఐ. అయితే.. తమ కార్డు దారులకు మెరుగైన సేవలు అందించేందుకు కార్డ్ ఇయర్ మెయింటెన్స్ ఛార్జ్ వసూల్ చేస్తోంది ఎస్బీఐ. ఏటీఎం కార్డు రకాన్ని బట్టి బ్యాంక్ వార్షిక నిర్వహణ రుసుము వసూల్ చేస్తోంది. మినిమం రూ.200 నుండి ఆ పైన కార్డు యాన్యువల్ ఛార్జ్ చేస్తోంది. దీనికి జీఎస్టీ అదనం. బ్యాంకు నిర్వహించే లావాదేవీలపై 18% జీఎస్టీ. అంటే.. ఒక కార్డుకు




యాన్యువల్ మెయింటెన్స్ ఛార్జ్ కింద బ్యాంక్ రూ.200 కట్ చేస్తే దానికి జీఎస్టీ కలుపుకుని మన అకౌంట్ నుంచి రూ.236 కట్ చేస్తోంది ఎస్బీఐ. క్లాసిక్/సిల్వర్/గ్లోబల్ కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డ్ కలిగి ఉన్న కస్టమర్‌లకు యాన్యువల్ మెయింటెనెన్స్ ఛార్జ్ రూ. 236. అదే.. గోల్డ్ / కాంబో / మై కార్డ్ (ఇమేజ్) వంటి ఏటీఎం కార్డులకు రూ. 250ంజీఎస్టీ. అలాగే.. ఎస్బీఐ ప్లాటినం డెబిట్ కార్డ్‌కు రూ. 325ంజీఎస్టీ. ప్రైడ్/ప్రీమియం బిజినెస్ డెబిట్ కార్డ్‌లకు యాన్యువల్ ఛార్జ్ రూ. 350ంజీఎస్టీ విధిస్తోంది ఎస్బీఐ.

ప్రతి ఏడాది ఈ డబ్బులు మన అకౌంట్ నుంచి బ్యాంక్ కట్ చేస్తోంది. ఈ విషయం తెలియక ఖాతాదారులు కొందరు గందరగోళానికి గురి అవుతున్నారు. బ్యాంక్ స్టేట్మెంట్, లేదా బ్యాంక్ నుంచి రిజస్టర్డ్ మొబెల్ నెంబర్లకు వచ్చే మేసేజ్ లను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతోంది. ఇవే కాకుండా ఇంకా ఎక్కువగా డబ్బులు కట్ అయితే.. నేరుగా బ్యాంక్ కు వెళ్లి అధికారులను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## 8ఏళ్ళ బాలుడికి గుండెపోటు.. భయపెట్టాలనుకుంటే.. ఏకంగా ప్రాణమే పోయింది..




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ మధ్య కాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువైపోతున్నాయి.. వయసుతో సంబంధం లేకుండా 6ఏళ్ళ పిల్లల నుండి 60ఏళ్ళ వృద్ధుల వరకు ఎవరికి ఎప్పుడు గుండెపోటు వస్తుందో చెప్పలేని విధంగా తయారయ్యింది పరిస్థితి.. వయసు పైబడ్డవారికే గుండెపోటు వస్తుందనేది పాతకాలం మాట.. యాక్టివ్ గా ఉన్నోళ్లకు కూడా నెక్స్ట్ సెకన్లో గుండెపోటు వచ్చి మరణించిన దాఖలాలు ఇటీవల కాలంలో చాలానే ఉన్నాయి. ఇలాంటి ఘటనే ఉత్తరప్రదేశ్ లో చోటు చేసుకుంది.. 8 ఏళ్ళ బాలుడు గుండెపోటుతో మరణించిన సంఘటన మనసును కలిచివేస్తోంది. సోమవారం ( జనవరి 20, 2025 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి..

ఉత్తరప్రదేశ్ ఈటా నగర్ లో 8 ఏళ్ళ బాలుడు గుండెపోటుతో మరణించాడు. ఆడుకుంటున్న సమయంలో 6 ఏళ్ళ బాలిక అతన్ని ఆట పట్టించాలని పెద్దగా శబ్దం చేయటంతో బాలుడు కుప్పకూలినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు బాలుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా... అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు డాక్టర్లు. 8 ఏళ్ళ పసిప్రాయంలో బాలుడు మృతి చెందడంతో అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

పెద్ద పెద్ద శబ్దాల వల్ల చిన్నపిల్లల్లో గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని.. ఆడుకునే సమయంలో పిల్లలను ఓ కంట పెట్టాలని సూచిస్తున్నారు డాక్టర్లు. ఉన్నట్టుండి వచ్చే పెద్ద శబ్దాల వల్ల చిన్నపిల్లల్లో కార్డియాక్ రిథమ్ దెబ్బతిని గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

# ఫోన్ లో సిగ్నల్ సరిగా లేదా? ఇకపై నచ్చిన నెట్ వర్క్ వాడొచ్చు!

**హైదరాబాద్ పెన్ పవర్:**మారుమూల ప్రాంతాలు అనే కాదు... పట్టణాల్లోనూ కొన్ని చోట్ల కొన్ని టెలికం కంపెనీల సిగ్నల్స్ సరిగా ఉండవు. ఒక చోట జియో సిగ్నల్ బలంగా వస్తే.. మరో చోట ఎయిర్ టెల్, ఇంకో చోట బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ బాగుంటాయి... దాంతో, మిగతా కంపెనీల నెట్ వర్క్ వాడేవారికి ఇంటర్నెట్ స్లోగా వస్తుంటుంది. తద్వారా, ఫోన్ కాల్స్ లో అంతరాయం ఏర్పడుతూ ఉంటుంది. ఇకపై ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టేలా కేంద్ర ప్రభుత్వం కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర టెలికం శాఖ తాజాగా దీనిపై ప్రకటన జారీ చేసింది.

ఇంట్రా సర్కిల్ రోమింగ్ (ఐసీఆర్) విధానంలో...

సాధారణంగా విదేశాలకు వెళ్లేవారు... మన దేశంలోని ఫోన్ నంబర్ తోనే విదేశాల్లో కాల్స్ చేసుకోవడానికి, ఇంటర్నెట్ వాడుకోవడానికి 'రోమింగ్' సదుపాయం ఉంటుంది. దీనికి విడిగా భారీ స్థాయిలో చార్జీలు ఉంటాయి. ఇదే తరహాలో దేశంలోనూ అంతర్గతంగా 'ఇంట్రా సర్కిల్ రోమింగ్ (ఐసీఆర్)' విధానాన్ని టెలికం శాఖ ప్రారంభించింది. దీనిద్వారా జియో, ఎయిర్ టెల్, బీఎస్ఎన్ఎల్... ఇలా ఏ నెట్ వర్కె వాడేవారైనా ఇతర నెట్ వర్క్ ల ద్వారా సిగ్నల్ అందుకుని, 4జీ సర్వీసులను వాడుకోవచ్చు.



డీబీఎన్ టవర్ల పరిధిలో...

ప్రస్తుతం ఇంట్రా సర్కిల్ రోమింగ్ సదుపాయం 'డీబీఎన్ టవర్ల' పరిధిలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. డీబీఎన్ అంటే 'డిజిటల్ భారత్ నిధి'. దేశంలో టెలికమ్యూనికేషన్ సర్వీసులు అందరికీ సమర్థవంతంగా, నాణ్యమైన రీతిలో అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ డీబీఎన్ ను ప్రారంభించింది.

ప్రస్తుతం ఈ మూడు నెట్ వర్క్ ల పరిధిలోనే...

దేశంలో ప్రస్తుతం ఇంట్రా సర్కిల్ రోమింగ్ సదుపాయం జియో, ఎయిర్ టెల్, బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ ల మధ్య మాత్రమే అందుబాటులో ఉంది. ఇప్పటివరకు ఈ మూడు కంపెనీలు ఒకరి వ్యవస్థలను మరొకరు వినియోగించుకోవడానికి ముందుకు వచ్చాయని కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. భవిష్యత్తులో మిగతా కంపెనీలు కూడా జతకూడే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 27,836 డీబీఎన్ టవర్లు ఉన్నట్టు వివరించారు. దేశవ్యాప్తంగా ఎక్కడా సిగ్నల్ సమస్య లేదని విధంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

# బయట పడలేదు కానీ లవ్ స్టోరీ నడిపాడు..
# మహిళా ఎంపీతో భారత క్రికెటర్ పెళ్లి



**హైదరాబాద్ పెన్ పవర్:**భారత క్రికెటర్, టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ రింకూ సింగ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నాడు. సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ) ఎంపీ ప్రియా సరోజ్‌ను పెళ్లి చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్ని వధువు తరుపు కుటుంబ సభ్యులు ధ్రువీకరించారు. ప్రియా సరోజ్ తండ్రి, ప్రస్తుత కేరాకట్ నియోజకవర్గం ఎమ్మెల్యే తుఫానీ సరోజ్ పెళ్లి వార్తలపై క్లారిటీ ఇచ్చారు. పెళ్లి ప్రతిపాదనపై రింకూ సింగ్ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్టు, ఇరు కుటుంబాలు అందుకు అంగీకరించినట్లు తెలిపారు. వారిద్దరికీ ఇప్పటికే పరిచయం ఉన్నట్లు, ఒకరినొకరు ఇష్టపడినట్లు వెల్లడించారు. అయితే, ఇప్పటికే నిశ్చితార్థం జరిగిపోయినట్లు వస్తున్న వార్తలో వాస్తవం లేదన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తరువాత రింకూ, ప్రియా తమ నిశ్చితార్థం, పెళ్లి పనులు మొదలవుతాయని అన్నారు.

**లవ్..**

"ప్రియా తన స్నేహితుల ద్వారా రింకూ సింగ్‌ను కలిశారు. ఇద్దరి మధ్య ఏడాది కంటే ఎక్కువే పరిచయముంది. వారిద్దరూ ఒకరినొకరు ఇష్టపడ్డారు. అయితే ఆ బంధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఇరు కుటుంబసభ్యుల అనుమతి అవసరం. మా దృష్టికి తీసుకొచ్చారు. వివాహానికి ఇరు కుటుంబాలు అంగీకరించాయి.." అని ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ చెప్పారు.

%బాశ్రీంశీ =ఘు౦% : ఛాంపియన్స్ ట్రోఫితో వాంఖడేలో అడుగుపెడతాం

ఎవరీ ప్రియా సరోజ్?

ప్రియా సరోజ్ విషయానికొస్తే.. 1998లో వారణాసిలో జన్మించింది. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ పట్టా పొందిన ఈమె, న్యాయవాద వృత్తిపై ఆసక్తితో ప్రియా అమిటీ యూనివర్శిటీ నుండి ఎల్ఎల్‌బి పూర్తి చేసింది.

ఈమె రాజకీయ నాయకుడి కుమార్తె.. తండ్రి పేరు తుఫాని సరోజ్. ఈయన మూడుసార్లు ఎంపీగా గెలుపొందారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని కెరకట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు. తండ్రి అడుగుజాడల్లోనే రాజకీయాలపై ఆసక్తితో ప్రియా సరోజ్ 2024 సాధారణ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ తరఫున మఛ్లిశహర్ లోక్‌సభ నియోజక వర్గం పోటీ చేసి విజయం సాధించింది. తన ప్రత్యర్థి బీపీ సరోజ్‌పై 35850 ఓట్ల తేడాతో గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టింది. ఈమె దేశంలో అతి పిన్న వయస్కురాలైన పార్లమెంటేరియన్‌లలో ఒకరిగా గుర్తింపు పొందారు.ఇక రింకూ విషయానికొస్తే.. వచ్చే వారం నుంచి ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు సన్నద్ధమవుతున్నాడు. గతేడాది ఆగస్టు 2023లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రింకూ.. ఇప్పటివరకు రెండు వన్డేలు, 30 టీ20లు ఆడాడు. మొత్తంగా 562 పరుగులు చేశాడు.

# స్విగ్గిలో అవకాడో సలాడ్ ఆర్డర్ చేస్తే నత్త ప్రత్యక్షం... బిత్తరపోయిన మహిళ..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో నివాసం ఉంటున్న ఓ మహిళ ఫ్రూట్ సలాడ్ ఆర్డర్ చేస్తే నత్త రావడంతో షాక్ అయింది. గౌర్మెట్ ఏషియన్ వంటకాలకు ఫేమస్ అయిన "షోయు" అనే రెస్టారెంట్ నుంచి మహిళ స్విగ్గి లో అవకాడో ఫ్రూట్ సలాడ్ ఆర్డర్ చేసింది. ఆర్డర్ చేసిన ఫ్రూట్ సలాడ్ అనుకున్న సమయానికే డెలివరీ అయ్యింది. కానీ తిందామని పార్సెల్ ఓపెన్ చేయగానే ఫ్రూట్ సలాడ్ లో బతికి ఉన్న నత్త ప్రత్యక్షమవడంతో మహిళ ఒక్కసారిగా ఖంగుతింది. వెంటనే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులకి ఫిర్యాదు చేసింది. అలాగే ఫుడ్ సేఫ్టీ ప్రికాషన్స్ పాటించని షోయు రెస్టారెంట్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. దీంతో ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

ఈమధ్య హైదరాబాద్ లోని రెస్టారెంట్స్ లో ఫుడ్ ఆర్డర్ చెయ్యాలంటే ప్రజలు భయపడుతన్నారు. దీనికి కారణం కొన్ని రెస్టారెంట్లు ఫుడ్ సేఫ్టీ నిభంధనలు పాటించకపోవడమే. అయితే కొన్ని రోజులుగా ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్లపై దాడులు జరుపుతూ చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారు కొందరు రెస్టారెంట్ యాజమాన్యం.

# నాలుగు రాష్ట్రాల పోలీసులకు సవాల్ చేస్తున్న దొంగల ముఠా

**హైదరాబాద్ పెన్ పవర్:** అఫ్జల్ గంజ కాల్పుల ఘటనకు పాల్పడిన నిందితులు నాలుగు రాష్ట్రాల పోలీసులకు సవాల్ విసురుతున్నారు. నాలుగు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రం బీదర్‌లో ఏటీఎంలో నగదు పెట్టేందుకు 93 లక్షలు తీసుకెళ్తున్న వాహనంపై కొంతమంది దుండగులు కాల్పులు జరిపారు. అనంతరం నగదు తీసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. అఫ్జల్‌గంజ్‌లో బీదర్ పోలీసులు వారిని గుర్తించడంతో తప్పించుకునేందుకు నిందితులు ఓ ట్రావెల్ కంపెనీలోకి చొరబడ్డారు. అక్కడ పోలీసులపైకి కాల్పులు జరిపారు. ఆ తర్వాత పోలీసుల కళ్లుగప్పి పరారయ్యారు. ఈ కాల్పుల్లో ట్రావెల్ కంపెనీ మేనేజర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో ఆయన్ని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

అయితే ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్నా నిందితుల జాడ మాత్రం తెలియడం లేదు. బీహార్, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటకలోనూ ఈ ముఠా దోపిడీలు, దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగల ఆచూకీ కోసం నాలుగు రాష్ట్రాల పోలీసులు జల్లెడ పడుతున్నారు. వీరి కోసం బీహార్, ఛత్తీస్‌గఢ్, రాయ్‌పూర్ ప్రాంతాల్లోనూ ఎనిమిది ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఇప్పటికే నిందితుల కోసం హైదరాబాద్ ట్రై కమిషనరేట్ల పరిధిలో 500 సీసీ కెమెరాలు పరిశీలించారు. ఓ ప్రాంతంలో దుండగులు తిరుగుతున్నట్లు సీసీ ఫుటేజ్ ద్వారా పోలీసులు గుర్తించారు.

# సత్యపై ఒట్టేసి చెబుతున్నా.. అలా చేయకపోతే నన్ను కాల్చేయ్

**హైదరాబాద్ పెన్ పవర్:**విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తీసిన గ్రేటెస్ట్ మూవీస్ లో ఒకటి 'సత్య' . ఈ మూవీ 1998లో రిలీజై చరిత్ర సృష్టించింది. రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన ఈ అండర్ వరల్డ్ గ్యాగ్ స్టార్ సినిమాలో జేడీ చక్రవర్తి, ఊర్మిళ మాటొండ్కర్, మనోజ్ బాజిపేయి కీ రోల్స్ చేశారు.

27 ఏళ్ల తర్వాత సత్య మూవీ మరోసారి ప్రేక్షకుల ముందుకొచ్చింది. శుక్రవారం జనవరి 17న థియేటర్లలో రీ రిలీజైన సత్య ప్రేక్షకుల మనసును కట్టిపడేస్తోంది. ఈ సినిమాని థియేటర్స్ లో చూడని ఈ తరం ప్రేక్షకులు.. ఇపుడు చూస్తూ థ్రిల్ అవుతున్నారు. అంతేకాదు సత్యని మళ్ళీ థియేటర్ లో చూసుకున్న డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ సైతం ఎమోషనల్ అవుతూ.. ఇంట్రెస్టింగ్ ట్వీట్ పెట్టాడు. ఈ సినిమా విజయం తనను అహంకారిగా ఎలా మార్చేసిందో చెబుతూ పెద్ద నోట్ రాస్తూ %ళ% లో పోస్ట్ చేశాడు.



రామ్ గోపాల్ వర్మ మాటల్లోనే " 27 ఏళ్ల తర్వాత సత్యను మరోసారి థియేటర్స్ లో చూస్తున్నప్పుడు ఎంతో భావోద్వేగం కలిగింది. సత్య మూవీ క్లైమాక్స్ కి వచ్చేసరికి నాకు కన్నీళ్లు ఆగలేదు. ఆడియన్స్ ఎవరైనా చూస్తారని కూడా నేను ఆలోచించలేదు. ఆ కన్నీళ్లు సినిమా కోసమే కాదు.. ఆ తర్వాత జరిగిన పరిణామాల కోసం కూడా. సినిమా తీయడం అంటే.. ఎలాంటి బిడ్డకు జన్మనిస్తున్నామో నిజంగా తెలియదు. ఎందుకంటే ఒక సినిమా ముక్కలు ముక్కలుగా తయారవుతుంది. ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అది మొత్తం రెడీ అయ్యాక.. ఆడియన్స్ దాని గురించి ఏమి మాట్లాడుకుంటున్నారో అనే దానిపై దృష్టి పెడతారు. అయితే, సత్య మూవీతో తాను సృష్టించిన అద్భుతాన్ని తాను పూర్తిగా ఆస్వాదించలేదని, దీనిని కేవలం మరో సినిమాగానే చూశానని.. ఈ మూవీ సక్సెస్ తనను పూర్తిగా అహంకారిగా మార్చేసిందని రామ్ గోపాల్ వర్మ అన్నాడు.

ఇక చివర్లో "సత్య చూసి హొటల్ కు తిరిగి వచ్చిన తర్వాత చీకట్లో కూర్చొన్నాను. నా అంతటి తెలివి తేటలతో నేను సత్యలాంటి సినిమాను నా భవిష్యత్తు సినిమాల కోసం ఎందుకు ఓ బెంచ్‌మార్క్ చేసుకోలేదో నాకు అర్థం కాలేదు. ఆ సినిమాలోని విషాదం వల్లే కాదు.. అప్పటి నన్ను చూసుకొని కూడా నేను ఏడ్చాను. సత్య కారణంగా నన్ను నమ్మిన వారందరిని మోసం చేశానని కూడా నేను ఏడ్చాను. నేను ఆల్కహాల్ వల్ల తాగుబోతును కాలేదు. నా సక్సెస్, అహంకారంతో అలా అయ్యాను. ఇది నాకు రెండు రోజుల కిందటి వరకు కూడా తెలియదు" అని డైరెక్టర్ ఆర్జీవీ తెలిపారు. అంతటితో ఆగకుండా సత్య మూవీ తర్వాత తాను తీసిన సినిమాల్లో ఆ నిజాయతీ, చిత్తశుద్ధి లేవని కూడా ఆర్జీవీ స్పష్టం చేశాడు. ఇక భవిష్యత్తులో సత్య లాంటి సినిమా ఉంటుందనే నిజాన్ని మాత్రం సుదీర్ఘ పోస్ట్ ద్వారా వెల్లడించడం విశేషం.

ఈ పోస్ట్‌కి సత్య మూవీలో భీకూ మాత్రే పాత్ర పోషించిన హీరో మనోజ్ బాజ్‌పాయి స్పందించారు. 'మీరు ఒక ప్రత్యేక ప్రతిభ కలిగి ఉన్న అరుదైన వ్యక్తివి. మీరు స్వంత ప్రత్యేకతను కలిగి ఉన్నారు. ఏదేమైనా అందరూ ఆర్జీవీలు కాలేరని, మీరు మీరుగా ఉన్నందుకు ధన్యవాదాలు' అంటూ రిప్లయ్ ఇచ్చాడు. మనోజ్ మాటకు ఆర్జీవీ కూడా రిప్లై ఇస్తూ.. తాను మాట ఇచ్చినట్లుగానే కొత్త ఆర్జీవీని చూస్తావని అన్నాడు. ఒకవేళ అలా చేయకపోతే.. నువ్వు నా తలలో కాల్చి చంపెయ్" అని ఆర్జీవీ అన్నాడు.

**సత్య సినిమా గురించి:**

రామ్ గోపాల్ వర్మ యాక్షన్ చిత్రం తీయాలని ఉదేశ్యంతో సత్య సినిమాను మొదలుపెట్టారు. ఆ సమయంలో ముంబైలోని చాలా మంది రౌడీ షీటర్స్, గ్యాంగ్ స్టార్ గురించి అధ్యాయనం చేశాడు. వారి జీవితం కథలు తెలుసుకున్నాడు.అందుకే సత్య సినిమా చూస్తుంటే సినిమాలా కాకుండా నిజంగా చూస్తున్నామా అనే ఫీలింగ్ కలుగుతుంది. అందుకోసం రామ్ రోపాల్ వర్మ పడిన కష్టం చాలా ఉంది.

ఈ సినిమా రచనా సమయంలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, సౌరభ్ శుక్ల సహాయం అందించారు. ఆ తరువాత వారు బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్స్ గా ఎదిగారు. సత్య సినిమాను కేవలం రూ.2.5 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించారు. విడుదల తరువాత ఈ సినిమా ఏకంగా రూ.15 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.

ఇక ఈ సినిమాలో నటించిన జేడీ చక్రవర్తి, ఊర్మిళ, మనోజ్ బాజిపేయి నటనకు విమర్శకుల నుండి ప్రశంసలు దక్కాయి. ఈ సినిమా తరువాతే నటుడు మనోజ్ బాజిపేయి బాలీవుడ్ స్టార్ నటుడుగా ఎదిగాడు. ఈ సినిమాకు విశాల్ భరద్వాజ్, సందీప్ చౌతా సంగీతం అందించగా.. సందీప్ చౌతా నేపథ్య సంగీతాన్ని అందించాడు. సత్య సినిమా ఆరు ఫిలిం ఫేర్ అవార్డులు, ఒక నేషనల్ అవార్డు దక్కించుకుంది. సత్య సినిమాకి గాను ఉత్తమ సహాయ నటుడిగా మనోజ్ బాజిపేయి నేషనల్ అవార్డు అందుకున్నారు.సత్య సినిమా విషయంలో ఇలాంటి విశేషాలు చాలానే ఉన్నాయి. ఇప్పటివరకు మీరు ఈ సినిమా చూడకపోతే వెంటనే చూసేయండి.

# ఇండియాలో ఇన్ని దీవులు ఉన్నాయా?... ఈ ఐలాండ్స్ చూశారా?

దీవులు అనగానే మనకు గుర్తొచ్చేది విదేశాలే... ఆకట్టుకునే బీచ్ లతో, అందమైన ప్రకృతితో పర్యాటకంగా అవి ఫేమస్ మన దేశంలోనూ వేల కొద్దీ దీవులు ఉన్నాయి తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:**మనకు దీవులు అనగానే విదేశాలు, విదేశాల్లోని ఐలాండ్స్ గుర్తొస్తుంటాయి. చాలా మంది మాల్దీవులు, మరో దేశం అంటూ దీవుల్లో పర్యటించేందుకు వెళుతూ ఉంటారు. మరి మన దేశంలోనూ పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి తెలుసా? ఈ మధ్య ఫేమస్ అయిన లక్ష దీవుల గురించి చాలా మందికి తెలిసి ఉంటుంది. కానీ తెలియని దీవులు మరెన్నో ఉన్నాయి.

**మూడు సముద్ర ప్రాంతాల్లో కలిపి...**

మన దేశం చుట్టూ ఆవరించి ఉన్న బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్ర ప్రాంతాల్లో కలిపి... మన దేశానికి మొత్తం 1,382 దీవులు ఉన్నాయి. ఇవన్నీ ఓ మోస్తరు పరిమాణంలో ఉన్నవే. బాగా చిన్నగా ఉండే దీవులు మరెన్నో ఉన్నాయి. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని లక్ష దీవులు, బంగాళాఖాతంలోని అండమాన్%-%నికోబార్ దీవులు పేరెన్నికగన్నాయి.

**అటు ప్రకృతి... ఇటు సౌకర్యం**

అండమాన్ నికోబార్ దీవులు విభిన్న పర్యావరణ వ్యవస్థలకు, ప్రకృతి సౌందర్యానికి నిలయం. ఈ గ్రూప్ లో 572 దీవులు ఉన్నాయి. అందులో 38 దీవుల్లో మాత్రమే మనుషుల సంచారం ఉంది. మరికొన్నింటిలో పురాతన ఆదిమ జాతి వాళ్లు నివసిస్తున్నారు. మిగతావన్నీ మానవ సంచారం ఏ మాత్రం లేనివే. అండమాన్, నికోబార్ దీవుల్లో కొన్నింటిలో మాత్రమే సరిపడా సదుపాయాలు ఉన్నాయి.

మరోవైపు లక్షదీవులు పగడపు దిబ్బలు, అద్భుతమైన బీచ్ లు, సముద్ర వింతలకు నెలవు. వీటిలో పర్యాటకులకు అవసరమైన సదుపాయాలు ఎన్నో ఉన్నాయి. ఇది మొత్తంగా 36 దీవుల సముదాయం.

**సముద్ర తీరం వెంట దీవులతో...**

భారత దేశానికి ఉన్న సముద్ర తీరం పొడవునా భూభాగానికి సమీపంలో పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి. అందులో చాలా వరకు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందాయి. పశ్చిమాన గుజరాత్ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వరకు రాష్ట్రాల తీరం వెంట పదుల కొద్దీ దీవులు ఉన్నాయి. ఇవి కాకుండా నదుల మధ్య, భారీ నీటి వనరుల మధ్య ఉన్న దీవులు అదనం.